GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS
MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 191 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 02-01-2025 | పేజీలు : 3

రైతన్నలకు కేంద్రం వరాలు..

- ఎరువుల ధరలు భారీగా తగ్గింపు
- డీఏపీ బస్తా రూ.1350 కే

టీ మీడియా, జనవరి 1,న్యూ ఢిల్లీ :ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50కిలోల డీఏపీ బస్తా రూ.1350కే లభ్యం కానుంది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంచినట్లు వివరించారు. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచాలని నిర్ణయించింది. ఇక పంటల బీమా కోసం 50శాతం ప్రీమియంను కేంద్రం చెల్లించేందుకు కేబినేట్ అంగీకరించింది.. ఈశాన్య రాష్ట్రాలకు ఈ ప్రీమియం 90శాతంగా నిర్ణయించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ. 800 కోట్ల కేటాయించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీ సోదాహరణగా వివరించారు.డీఏపీ ఎరువుల సబ్సిడీకి అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సిడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించిందని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.

మూడు మూవీల ధరల పెంపు

- బెన్ ఫిట్ షో లకు గ్రీన్ సిగ్నల్

టీ మీడియా, జనవరి 1,వెలగపూడి : సంక్రాంతి పండుగ వేళ.. విడుదలకు సిద్ధంగా ఉన్న సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఈ సందర్భంగా సినిమా టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బెనిఫిట్ షోలకు అనుమతి

ఇక సంక్రాంతి బరిలో మొదటగా వస్తున్న సినిమా గేమ్ ఛేంజర్. రామ్‌చరణ్, కియారా అడ్వానీ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. ఎస్.జె సూర్య విలన్‌గా కనిపించనున్నారు. శంకర్ దర్శకత్వం వహిస్తుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.ఈ సినిమా బడ్జెట్ రూ.450 కోట్లు కావడం విశేషం. ఈ మూవీకి దిల్ రాజు దాదాపు రూ.300 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమాకి మొదటి వారం రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో రూ.135, మల్టీప్లెక్స్‌ల్లో రూ.175 టికెట్ల రేట్లను పెంచేందుకు అనుమతి ఇచ్చారు. అంతేకాదు, పరిమిత బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడంతో పాటు.. టికెట్ల రేట్లను రూ.600లుగా నిర్ణయించారు.

ధూకూ మహారాజ్

అభిమానుల్లో భారీ అంచనాలుమరోవైపు ధూకూ మహారాజ్‌గా సంక్రాంతి బరిలోకి దిగారు నందమూరి బాలకృష్ణ. వాల్తేరు వీరయ్యతో చిరంజీవికి హిట్ ఇచ్చిన బాబీ.. ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాపై కూడా అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. జనవరి 12వ తేదీన ఈ సినిమా థియేటర్లకు రానుంది. దుల్కర్ సల్మాన్, బాబీ డియోల్ వంటి స్టార్ కాస్ట్ ఉండడం ఈ మూవీకి మరింత ప్లస్ అయ్యే అవకాశం ఉంది. ఇక ఈ మూవీకి కూడా టికెట్ రేట్లు పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో టికెట్‌పై రూ.110, మల్టీప్లెక్స్‌ల్లో రూ.135 పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

సంక్రాంతి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపుడి కాంబినేషన్‌లో "సంక్రాంతి వస్తున్నాం" అనే సినిమా విడుదల కానుంది. ఈ నెల 14 థియేటర్స్‌లో రిలీజ్ అయ్యేందుకు సిద్ధంగా ఉంది. మిగతా రెండు సినిమాలతో పాటు ఈ సినిమాకు కూడా ఏపీ ప్రభుత్వం టికెట్ రేట్లు పెంచింది. సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో టికెట్‌పై రూ.75, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంచుతూ నిర్ణయం తీసుకుందతెలంగాణలో నిరాకరణఇటు తెలంగాణ ప్రభుత్వం మాత్రం బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు పెంచేందుకు అనుమతి నిరాకరించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు పెంచమని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.దీంతో తెలంగాణలో సినిమా నిర్మాతలకు నిరాశ కలిగించే విషయం తెలిసిందే. సినీ ప్రముఖులు వెళ్లి, సీఎంను స్వయంగా కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయింది.

అదానీ సంస్థతో విద్యుత్ ఒప్పందం రద్దు

-తమిళనాడు ప్రభుత్వం

టి మీడియా, జనవరి1,చెన్నై: అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ (టిఎఎన్‌జిఇడిసిఒ) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి.2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకీతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక ఫైనాన్సియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని కూడా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ప్రతివాదుల జాబితాలో చేర్చారు.

15నుంచి విదేశీ పర్యటనకు సీఎం రేవంత్

టి మీడియా, జనవరి1,హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈనెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు.2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకు పైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు.ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

డాక్టర్ చేస్తాం.. అగ్గువకే సీట్లు

-విదేశాల్లో మెడిసిన్ తక్కువ ఖర్చు

-మురాగా ఏర్పడి మోసం చేస్తున్నకన్సల్టెన్సీలు

టి మీడియా, జనవరి1,గుంటూరు :విదేశాల్లో మెడిసిన్ చదువుకోసం ప్రతి ఏటా వేలాది మంది తెలుగు రాష్ట్రాల నుండి వెళుతుంటారు. ఈ క్రమంలోనే కన్సల్టెన్సీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఫిలిప్పైన్స్ తోపాటు యూరప్ దేశాల్లో మెడిసిన్ చదవటానికి తక్కువ ఖర్చు అవుతుందని కన్సల్టెన్సీలు ప్రచారం చేస్తున్నాయి. దీంతో మధ్యతరగతి వారు తమ పిల్లలను విదేశాలకు పంపి మెడిసిన్ చదివించాలని ఆశ పడుతన్నారు. పెద్ద మొత్తంలో ఫీజుల చెల్లించి, పిల్లలను పంపించేందుకు సిద్ధమైన తల్లిదండ్రులకు భారీ షాక్ తగిలింది.విదేశాల్లో మెడిసిన్ చదివించాలనుకున్న తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకుని కొన్ని కన్సల్టెన్సీలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇష్టం వచ్చినట్లు బాధితుల వద్ద నుండి వసూలు చేస్తున్నాయి. గుంటూరుకు చెందిన రైట్ ఛాయిస్ కన్సల్టెన్సీ గత కొంతకాలంగా ఫిలిప్పైన్స్‌లో మెడిసిన్ చదువుకునేందుకు విద్యార్థులను పంపుతోంది. ఈ క్రమంలోనే పల్నాడు జిల్లాకు చెందిన శ్రీనివాసరావు తన కొడుకు అనిల్ కుమార్‌ను ఫిలిప్పైన్స్ పంపించేందుకు సిద్ధమై, రైట్ ఛాయిస్ నిర్వాహకుడు కన్నా రవితేజ ను కలిశాడు. తక్కువలోనే ఖర్చువుతుందని రవితేజ నమ్మబలికాడు. అనిల్ కుమార్ ను ఫిలిప్పైన్స్ పంపించారు.అక్కడ కాలేజ్ ఫీజ్, హాస్టల్ మొత్తం తామే చెల్లిస్తామని అందుకు గాను రూ. 21,59,000 అవుతుందని చెప్పి ఆ డబ్బులు కట్టించుకున్నారు. అయితే ఆ మొత్తాన్ని రవితేజ చదువుతున్న కాలేజ్‌లో రైట్ ఛాయిస్ నిర్వాహకులు చెల్లించలేదు. దీంతో అనిల్ కుమార్ ను కాలేజ్‌కు రానివ్వడం లేదు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు తన

కుమారుడి ఫీజ్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశాడు. శ్రీనివాసరావు చెప్పిన వినకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటమే కాకుండా పాస్ పోర్ట్ మావద్దే ఉందని బెదిరింపులకు దిగారు నిర్వహకులు. దీంతో మోసపోయామని గ్రహించిన శ్రీనివాసరావు పోలీసులను అశ్రయించాడు.రంగంలోకి దిగిన వట్టిచెరుకూరు పోలీసులు రవితేజ తోపాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. రవితేజ పాస్ పోర్టును స్వాధీనం చేసుకున్నారు. లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తామని గుంటూరు సౌత్ డిఎస్పీ మల్లిఖార్జున రావు చెప్పారు. విద్యార్థుల పాస్ పోర్ట్ లు నిర్వాహకుల వద్ద ఉంచుకుని వారి తల్లిదండ్రులను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు గుర్తించామన్నారు. త్వరలోనే ఫిలిప్పైన్స్ లో ఉన్నవారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు. భోగస్ కన్సల్టెన్సీల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఫార్ములా ఈ రేస్ కేసును న్యాయపరంగా ఎదుర్కొంటా

- ఈ ఏడాది ఉప ఎన్నికలు రావచ్చు
- మాజీమంత్రి కేటీఆర్

టి మీడియా, జనవరి1,హైదరాబాద్: ఏసీబీ కేసు, ఈడీ నోటీసును న్యాయపరంగా ఎదుర్కొంటానని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ఫార్ములా - ఈ రేస్? కేసు ఏసీబీ పెట్టిన అవినీతి లేని మొదటి కేసు అని పేర్కొన్నారు. ఇవాళ ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడాదిగా ప్రయత్నించి తనపై ఆరో అంశంపై కేసు పెట్టారని తెలిపారు. ఫార్ములా-ఈ రేసుకు అప్పుడు మంత్రిగా తాను అనుమతిస్తే ఇప్పుడు రద్దు చేశారని చెప్పారు. తాను తప్పు చేస్తే సీఎం రేవంత్‌రెడ్డిది ఎలా ఒప్పు అవుతుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లపై త్వరలో సుప్రీంకోర్టుకు వెళ్తామని తెలిపారు.ఈ సంవత్సరంలోనే ఉప ఎన్నికలు రావచ్చని కేటీఆర్? ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్? చేశారు. రైతు భరోసాతో రైతుల నుంచి తిరుగుబాటు వస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ తమ ట్రంప్ కార్డు, ప్రజల్లోకి ఎప్పుడు రావాలో ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదని తెలిపారు. ఆర్ఆర్ఆర్ విషయంలో రూ.12 వేల కోట్లు నష్టం చేస్తున్నారని, ఖాజాగూడ భూములపై కన్నేసి పేదలను రోడ్డుపాలు చేశారని ఆరోపించారు. రూ.1.38 లక్షల కోట్లు అప్పు చేసి దిల్లీకి రూ. వేల కోట్లు పంపుతున్నారని వ్యాఖ్యానించారు.ఫార్ములా- ఈ రేసుపై ఏసీబీ పెట్టిన కేసు అవినీతి లేని మొదటి కేసు. ఏసీబీ కేసు, ఈడీ నోటీసును నేను న్యాయపరంగా ఎదుర్కొంటా. ఇప్పుడు దిల్ రాజువి రెండు సినిమాలున్నాయి. ఆయన బాధ ఆయనది అన్నారు.

ఫిబ్రవరి లేదా మార్చిలో బీఆర్?ఎస్? బహిరంగ సభ తనపై ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్? స్పందించారు. నిర్మాత దిల్ రాజువి రెండు సినిమాలున్నాయని, ఆయన బాధ ఆయనదని కేటీఆర్ అన్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలో పార్టీ బహిరంగ సభ ఉంటుందని స్పష్టం చేశారు. వేసవి కాలం నుంచి పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక కూడా ఉంటుందని వెల్లడించారు. కేసీఆర్‌ను పార్టీ అధ్యక్షునిగా మొదట తానే ప్రతిపాదిస్తానని తెలిపారు.

ఆర్ఎస్ఎస్, బిజెపిలు -ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి : కేజ్రీవాల్

టి మీడియా, జనవరి1,న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెల ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి నేతలు ఓట్లను తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బిజెపి నేతల ఈ చర్యలపై కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఓట్లే కీలకం. అలాంటి ఓట్లను తొలగించి ఆర్ఎస్ఎస్, బిజెపిలు ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు. 'గతంలో బిజెపి నేతలు చేసిన తప్పులకు ఆర్ఎస్ఎస్

మద్దతిస్తుందా? బిజెపి నేతలు ఓట్ల కోసం డబ్బును పంచారు. ఢిల్లీలోని దళితులు, పూర్వాంచల్ కమ్యూనిటీకి చెందిన వారి ఓట్లను బిజెపి నేతలు తొలగించారు. ఈ చర్య సరైనదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా? బిజెపి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని ఆర్ఎస్ఎస్ భావించడం లేదా? అని కేజ్రీవాల్ మోహన్ భగవత్‌కి రాసిన లేఖలో ప్రశ్నించారు.కాగా, సోమవారం ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ బిజెపిని విమర్శించారు. ఢిల్లీలోని షాదరా నియోజకవర్గంలో బిజెపి నేత విశాల్ భరద్వాజ్ ఓట్ల తొలగింపు కోసం దరఖాస్తులు చేశారని విమర్శించారు.

మంత్రి సీతక్కను కలిసిన -మాజీ సర్పంచ్ అరెం రవి

టి మీడియా,జనవరి1,కామేపల్లి : రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత,కామేపల్లి మండలం కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మంత్రి నివాస గృహంలో మంత్రి సీతక్కను కలిసి ఈ సందర్భంగా పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

రూ.15వేలు జీతం వచ్చినా పర్సనల్ లోన్

- రుణాలు ఇచ్చే బ్యాంకులు

టి మీడియా, జనవరి1,వాణిజ్యం : ఆర్థిక అవసరాలు ఎప్పుడు, ఏ విధంగా వస్తాయో చెప్పలేము. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసరంగా డబ్బులు కావాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో అందరికీ గుర్తొచ్చేవి వ్యక్తిగత రుణాలు. వీటికి ఎలాంటి హామీ ఇవ్వాల్సిన అవసరం ఉండదు.అయితే పర్సనల్ లోన్ అప్రూవల్ అవ్వాలంటే రుణదాత తొలుత దరఖాస్తుదారుడి నెలవారీ జీతాన్ని పరిశీలిస్తారు. అయితే కొందరికి నెలకు రూ.15 వేలు జీతం వస్తుంది. వీళ్లకు పర్సనల్ అప్రూవల్ అవుతుందా? అన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. పర్సనల్ లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు, ఎన్?బీఎఫ్?సీలు దరఖాస్తుదారుడి క్రెడిట్ స్కోర్, స్థిరమైన వేతనాన్ని పరిగణలోకి తీసుకున్నప్పటికీ, తక్కువ జీతం వచ్చినవారికి కూడా రుణాలను మంజూరు చేసే అనేక బ్యాంకులు ఉన్నాయి.

అధిక వడ్డీరేటు వసూలు

కానీ ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తక్కువ జీతం వచ్చేవారికి ఇచ్చే పర్సనల్? లోన్?పై రుణదాతలు అధిక వడ్డీ రేటును విధిస్తారు. పైగా రుణంగా మీకు అందించే అసలు మొత్తం మీరు ఆశించిన దానికంటే తక్కువగా ఉండొచ్చు. అందువల్ల, బలమైన ప్రొఫైల్?ను నిర్మించడానికి మీరు మంచి క్రెడిట్ స్కోర్?ను మెయింటైన్ చేయాలి. అలాగే స్థిరమైన ఉపాధిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. రూ.15వేలు జీతం వచ్చే వారికి పర్సనల్ లోన్స్ ఆఫర్ చేస్తున్న రుణసంస్థలు ఏవో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

1. క్రెడిట్ బీ

వడ్డీ రేటు : 16 శాతం నుంచి

గరిష్ఠ రుణ మొత్తం : రూ. 5 లక్షల వరకు

లోన్ కాలవ్యవధి : 3 సంవత్సరాల వరకు

కనీస వేతనం అర్హత : రూ.10 వేలు2. పేసెన్స్?వడ్డీ రేటు : 1.4 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 5 లక్షల వరకు

లోన్ కాలవ్యవధి : అప్లికేషన్ ప్రొఫైల్ ప్రకారం ఆధారపడి ఉంటుంది.కనీస వేతనం అర్హత : రూ.12 వేలు.3. మనీవ్యూవడ్డీ రేటు : 14 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 10 లక్షల వరకులోన్ కాలవ్యవధి : 5 ఏళ్ల వరకుకనీస వేతనం అర్హత : రూ.13,500.4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియావడ్డీ రేటు : 11.45 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 30 లక్షల వరకు

లోన్ కాలవ్యవధి : ఆరు సంవత్సరాల వరకుకనీస వేతనం అర్హత : రూ.15,000 5. యాక్సిస్ బ్యాంక్వడ్డీ రేటు : 11.25 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 10 లక్షల వరకులోన్ కాలవ్యవధి : ఐదు సంవత్సరాల వరకుకనీస వేతనం అర్హత : రూ.15,000.6. టాటా క్యాపిటల్వడ్డీ రేటు : 11.99 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 35 లక్షల వరకు

లోన్ కాలవ్యవధి : ఆరు సంవత్సరాల వరకుకనీస వేతనం అర్హత : రూ.15,000.7. క్యాష్ ?ఈవడ్డీ రేటు : 2.25 శాతం నుంచి

గరిష్ఠ రుణ మొత్తం : రూ. 4లక్షల వరకులోన్ కాలవ్యవధి : ఏడాదిన్నర(18 నెలలు) వరకుకనీస వేతనం అర్హత : రూ.15,000.8. స్టాష్? ఫిన్?వడ్డీ రేటు : 11.99 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 5లక్షల వరకు

లోన్ కాలవ్యవధి : 4 సంవత్సరాల వరకుకనీస వేతనం అర్హత : రూ.15,000.9. ఫైబ్ ?ఈ (ఎర్లీ శాలరీ)వడ్డీ రేటు : 16 శాతం నుంచిగరిష్ఠ రుణ మొత్తం : రూ. 5లక్షల వరకులోన్ కాలవ్యవధి : 3 సంవత్సరాల వరకుకనీస వేతనం అర్హత : రూ.15,000.

లోన్ తీసుకునే ముందు

తక్కువ సాలరీ వచ్చినా పర్సనల్ లోన్ అర్హతను మెరుగుపర్చుకునేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. తక్కువ వడ్డీ రేటుకే లోన్ పొందాలంటే మంచి సిబిల్ స్కోరు మెయింటెయిన్ చేయండి. అలాగే మంచి ఆదాయం, మెరుగైన సిబిల్ స్కోరు ఉన్న వ్యక్తిని కో-అప్లికెంట్ గా పెట్టి లోన్ అప్లై రుణం కోసం అప్లై చేయండి.మెరుగైన ప్రొఫైల్ ?ని మెయింటైన్? చేయడంలో మీకు సహాయపడే అద్దె ఆదాయం, పెట్టుబడులు వంటి బ్యాంక్ స్టేట్ ?మెంట్లు, పత్రాలను సేకరించి దరఖాస్తు చేసుకోండి.మార్కెట్లోని ఇతర రుణాలతో పోలిస్తే ఈ లోన్లు?లు అధిక వడ్డీ రేటుతో రుణాన్ని ఇస్తాయి కనుక మీకు నిజంగా వ్యక్తిగత రుణం అవసరమా? అని అంచనా వేయడం చాలా ముఖ్యం. మీ బడ్జెట్?కు బాగా సరిపోయే ఇతర ఆప్షన్?ను కూడా పరిశీలించండి.

న్యాయసాయం పై మహిళా సంఘాల అవగాహన

టీ మీడియా, జనవరి 1,అశ్వారావుపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని సంతపాకల బజార్ ప్రాంతంలో జరిగిన దారుణ ఘటన అందరికీ కదిలించింది. ఓ గిరిజన మహిళను, ఆమె ఇద్దరు చిన్న పిల్లలను నడిరోడ్డుపై వదిలేసి ఇంటికి తాళం వేసి వెళ్లిపోయిన సంఘటన స్థానికుల మధ్య ఆందోళన రేకెత్తించింది.సంఘటన వివరాలు: సంతపాకల బజారులో నివసించే ఒక వ్యక్తి గిరిజన మహిళను వివాహం చేసుకుని, ఇద్దరు పిల్లల తండ్రిగా మారినా, తన భార్యను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. అతను కొంతకాలం తర్వాత తన తల్లితో కలిసి డిసెంబర్ 25న భార్య, పిల్లలను రోడ్డుపై గెంటివేసి, ఇంటికి తాళం వేసి, పాల్వంచకు వెళ్లిపోయాడు. నడిరోడ్డుపై ఉన్న ఆ గిరిజన మహిళ పరిస్థితి చుట్టుపక్కల వారి దృష్టికి రావడంతో ఈ విషయం జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ జాన్ బికి తెలియజేయబడింది.తక్షణ స్పందన షేక్ జాన్ బి, మహిళా సంఘాలు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని, స్థానికుల వద్ద ఘటన వివరాలు సేకరించారు. అనంతరం మహిళా అధికారులతో కలిసి, పోలీసుల సహకారంతో ఆ మహిళను తిరిగి ఇంట్లోకి చేర్చే చర్యలు చేపట్టారు. ఆమెకు భద్రత కల్పిస్తూ, ఆమె హక్కులను రక్షించారు.జాన్ బి స్పందన ఈ ఘటనపై మాట్లాడుతూ, "మహిళలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే మహిళా సంఘం సహకారంతో తక్షణమే స్పందించేందుకు సిద్ధంగా ఉంటాను. ఏ పరిస్థితిలోనూ వెనుకడుగు వేయమని నా కృతనిశ్చయంతో ఉన్నాను," అని తెలిపారు.పరిశంసలు: ఈ సాహసోపేత చర్యకు వివిధ సంఘాల నాయకులు జాన్ బి మరియు మహిళా సంఘ కార్యకర్తలకు చరవాణి ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంఘటన గిరిజన మహిళలకు న్యాయపరమైన రక్షణ పొందే నమ్మకాన్ని కలిగిస్తూ, మహిళా సంఘాల సమర్థతను చాటిచెప్పింది.

కమర్షియల్ ఎల్?పీజీ స్వల్పంగా తగ్గింపు

- 19 కిలోల సిలిండర్?పై రూ.14.5 ఊరట

టి మీడియా, జనవరి1,న్యూఢిల్లీ : : వాణిజ్య అవసరాలకు ఉపయోగించే వంట గ్యాస్? ధర స్వల్పంగా తగ్గింది. 19 కిలోల ఎల్?పీజీ సిలిండర్ ధరను రూ.14.5 మేర తగ్గిస్తున్నట్లు చమురు మార్కెటింగ్ సంస్థలు బుధవారం ప్రకటించాయి. అంతర్జాతీయ మార్కెట్?లో ముడిచమురు ధరలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఫలితంగా దేశ రాజధాని దిల్లీలో వాణిజ్య ఎల్?పీజీ సిలిండర్ ధర రూ.1804కు చేరింది. ముంబయిలో రూ.1756, కోల్?కతాలో రూ.1911, చెన్నైలో రూ.1966గా ఉంది. ఐదు నెలలుగా వాణిజ్య ఎల్?పీజీ సిలిండర్ ధర పెరుగుతూ వస్తోంది. చివరగా 2024 డిసెంబర్? 1న 19 కిలోల వంట గ్యాస్ బండ ధర రూ.16.5 మేర పెరిగింది. ఇప్పుడు ఆంగ్ల నూతన సంవత్సరాది నాడు ఎల్?పీజీ ధరను స్వల్పంగా తగ్గించాయి చమురు సంస్థలు. అయితే, గృహ అవసరాలకు వినియోగించే వంటగ్యాస్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. దిల్లీలో 14.2 కిలోల ఎల్?పీజీ సిలిండర్ ధర రూ.803గా ఉంది.మరోవైపు, విమానాల్లో ఇంధనంగా ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్-ఏటీఎఫ్? ధరను చమురు సంస్థలు కిలోలీటరుకు రూ.1401.37 మేర తగ్గించాయి. ప్రస్తుతం దిల్లీలో ఒక కిలోలీటరు ఏటీఎఫ్ ధర రూ.90,455.47గా ఉంది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్? పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్? (బీపీసీఎల్?), హిందూస్థాన్? పెట్రోలియం కార్పొరేషన్? (హెచ్?పీసీఎల్)లు - బెంచ్?మార్క్? ఇంటర్నేషనల్ ఫ్యూయెల్?, ఫారిన్ ఎక్స్ఛేంజ్? రేట్? ఆధారంగా, ప్రతినెలా వంట గ్యాస్? ధరలు, ఏటీఎఫ్? ధరలను సవరిస్తూ ఉంటాయి.

స్థిరంగా పెట్రోల్, డీజిల్ ధరలు

ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు అంటే మార్చి నెల మధ్యలో లీటర్? పెట్రోల్?పై రూ.2 వరకు తగ్గించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దిల్లీలో లీటర్ పెట్రోల్? ధర రూ.94.72, లీటర్? డీజిల్ ధర రూ.87.62గా ఉంది.

విధుల్లో నిర్లక్ష్యం.

-16 మంది టీచర్ల సర్వీస్ తొలగింపు

టి మీడియా, జనవరి1,యాదాద్రి భువనగిరి :జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు.దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు.యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

టి మీడియా, జనవరి1, చేర్యాల : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం)బుధవారం భక్తులతోకిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 20వేల మందికి పైగా భక్తులు కొమురవెల్లికి తరలివచ్చినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సైతం చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, జనగామ, బచ్చన్నపేట, కరీంనగర్ తదితరల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు.కాగా, ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకునే భక్తులు వేకువజామునే మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. కోనేటిలో పవిత్ర స్నానం ఆచరించి, నేరుగా స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారిని దర్శించుకుని కోరికలు తీర్చాలని వేడుకున్నారు. మరికొంత మంది భక్తులు అర్చన, ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహామండపం, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీలలో కానుకలు వేసి మొక్కులు తీర్చుకున్నారు . గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

జర్నలిస్టులకు మట్టా కుటుంబం అండ

మిఠాయిలు పంపిణీ చేసిన మట్టా దంపతులు

టీ మీడియా, జనవరి 1,సత్తుపల్లి:జర్నలిస్టుల కు నాటి నుండి నేటి వరకు మాత్రమే కాదు ఎల్లప్పుడూ డాక్టర్ మట్టా దయానంద్,ఎమ్మెల్యే మట్టా రాగమయి కుటుంబం అండగానే వుంటుందని మట్టా దంపతులు సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా మిత్రుల ఆత్మీయ పలకరింపు సమావేశంలో అన్నారు.అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో:- దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,తోట సుజలరాణి,దొడ్డ శ్రీను,చెన్నారావు,కమాల్ పాషా,పలు పత్రికల, ఛానళ్ల రిపోర్టర్స్ పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగాన్యూ ఇయర్"జోష్

-అంబరాన్నంటిన సంబరాలు

టి మీడియా,జనవరి1,కామేపల్లి : కామేపల్లి మండల వ్యాప్తంగాబుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు ప్రజలు.నూతన సంవత్సర వేడుకలను అంబరాన్నంటే సంబురాలను నిర్వహించారు.పలు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. అలాగే భారీ ఎత్తున టపాసులు, యువత కేరింతల మధ్య ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీంతో కామేపల్లి మండలం వ్యాప్తంగా నూతన సంవత్సర సంబరాలు ఆకాశన్నంటాయి.ఒకరిని ఒకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ఆశలతోకొత్త ఏడాదికి స్వాగతం పలికారు ఈ వేడుకల్లో సిపిఐ పార్టీ రాష్ట్ర నేత ఏపూరి లతాదేవి,ఊట్కూరు గ్రామానికి చెందిన ఎస్ కె.సలీం, ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నల్లమోతు వెంకట నరసయ్య తదితరులు ఆయా గ్రామాలలో భారీ కేక్ లను సైతం కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

నూతన ఉత్తేజంతో పోరాటాలు చేయాలి

-చలమాల విఠల్ రావు

టి మీడియా,జనవరి1,సత్తుపల్లి: కార్మికులు నూతన ఉత్తేజంతో సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు బుధవారం పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొని కార్మికులకు పిలుపునిచ్చారు.అంకెలు మారాయని పాలకులు నూతన సంవత్సర వేడుకలు జరపడం కాదు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి వేడుకలు జరుపుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చురకలు వేశారు.అనంతరం కార్మికులతో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో:- గుడిమెట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

జమలాపురం దేవస్థానంలో పోటెత్తిన భక్తులు

టి మీడియా,జనవరి1,ఎర్రుపాలెం:2025,నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకొని నేడు జమలాపురం క్షేత్రమునకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినారు భక్తులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను దేవస్థానం ఏర్పాటు చేయడం జరిగింది ప్రాతకాలం నాలుగు గంటల నుండి స్వామివారి నిత్యార్చనలు జరిపిన అనంతరం 05-30 గంటల నుండి భక్తులకుస్వామి వారి దర్శనమిచ్చుట జరిగింది. ఈ ఈరోజు స్వామివారి దర్శించుకున్న భక్తులు సుమారు 60,000 మంది ఉండవచ్చు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉచిత దర్శనం తో పాటు విశేష దర్శనం శీఘ్రదర్శనం కూడా కల్పించినాము విచ్చేసిన అందరికీ ఉచిత ప్రసాద వితరణను దాత జమలాపురం గ్రామమునకు చెందిన శ్రీ తుళ్లూరు కోటేశ్వరరావు దంపతులు అందించినారు. అదేవిధంగా స్వామివారి భక్త కళ్యాణాన్ని నిర్వహించి అన్నదాన కార్యక్రమం జరిపినాము. ఈరోజు స్వామివారి అన్ని రకాల ఆర్జిత సేవల ద్వారా రూపాయలు 5,10,316/- ఆదాయం వచ్చినది. ఇందులో అర్చనలు, అభిషేకములు, వాహన పూజలు మరియు కళ్యాణకట్ట తలనీలాలు సమర్పణ ద్వారా లడ్డు ప్రసాద విక్రయాల ద్వారా లభించినది. దర్శించుకున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం పక్షాన కార్యనిర్వహణాధికారి శ్రీ కే. జగన్ మోహన్ రావు మరియు ఆలయ ధర్మకర్త శ్రీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి పర్యవేక్షణ చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి భక్త బృందము మరియు జమలాపురం గ్రామం చెందిన భక్త బృందం పాల్గొని స్వచ్ఛందముగా శ్రీవారి సేవ గావించినారు .

ఫైర్ ఆఫీసర్ గా వెంకటేశ్వరరావు కు పదోన్నతి

టి మీడియా,జనవరి1,మధిర :మున్సిపాలిటీ పరిధి, ఎంప్లాయిస్ కాలనీ లోని ఫైర్ స్టేషన్ నందు ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ , ఫైర్ మాన్, ఎల్ఎఫ్ గా సుమారు 20 సంవత్సరాలు విశిష్టసేవలు అందించిన మధిర ప్రాంతవాసి యర్రగుంట వెంకటేశ్వరరావుకు ఫైర్ ఆఫీసర్ గా పదోన్నతి లభించి ఈరోజు సత్తుపల్లి లో విధులలో చేరడం జరిగింది.మధిర ప్రాంతంలో వెంకటేశ్వరావు చేసిన పలు సేవలకు రాష్ట్రపతి సేవా పురస్కారంతో పాటు పలు అవార్డులు సాధించటం జరిగింది. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సత్వరమే తన సిబ్బందితో వెళ్లి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కాపాడటంలో ముందుండటమే కాక ప్రకృతి వైపరీత్యాలలో సైతం తన సిబ్బందితో చక్కని సహాయ సహకారాలు అందించడం వలన అందరి మన్ననలు పొందడం జరిగింది.పదోన్నతిపై సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ గా విధులలో చేరినటువంటి యర్రగుంట వెంకటేశ్వరరావుకు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, మధిర ఫైర్ ఆఫీసర్ బాలకృష్ణతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు, ఫైర్ సిబ్బంది, సన్నిహితులు, మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన -జిల్లా జడ్జ్ పాటిల్ వసంత్

టి మీడియా,జనవరి1,భద్రాద్రి కొత్తగూడెం (న్యాయ విభాగం):ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్ మరియు ప్యాకెట్ క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం లైబ్రేరియన్ హాల్లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు రోజువారి తమ విధులను నిర్వహించుకునేందుకు అనుగుణంగా ఉందన్నారు. కోర్టు రోజువారి పని దినాలు, పండుగలు సెలవు మొదలైన వివరాలతో సమగ్రంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించటమ్ అభినందనీయమని అన్నారు. ఈ 2025 వ సంవత్సరంలో మీకు ,మాకు, మనందరికీ మంచి జరగాలని తద్వారా న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగేటట్లుగా మన పని విధానం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయ భాస్కరరావు మాట్లాడుతూ న్యాయవాదులు క్రమశిక్షణ, విలువలతో కూడిన పని విధానాన్ని అలవర్చుకొని బార్ అండ్ బెంచ్ సమన్వయంతో పని చేసుకోవాలని ఆయన అన్నారు .ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా న్యాయ సేవ అధికారి భానుమతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ బి రామారావు ,ఒకటవ ,రెండవ అదన పు జూనియర్ న్యాయమూర్తులు సుచరిత, సాయి శ్రీ, భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, ఊట్కూరి పురుషోత్తం ,పుల్లయ్య, సుధాకర్, ఐఏఎల్ రాష్ట్ర నాయకులు బాగా మాధవరావు ,మునిగడప వెంకటేశ్వర్లు ,ఉప్పు శెట్టి సునీల్ ,మనుబోతుల సత్యనారాయణ, జియా హుల్ హసన్ ,యాస మౌనిక ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సందు ప్రవీణ్ సాదిక్ పాషా ప్రతిభ దూదిపాల రవికుమార్ సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పీపీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

- మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్

టి మీడియా,జనవరి 1, కామేపల్లి : ఉపాధ్యాయులకు సమాచార భాండాగారం,ఉద్యమ కరదీపిక టీఎస్ పి ఆర్ టి యు డైరీ అని కామేపల్లి మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ అన్నారు. దీనిలోని విలువైన సమాచారాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం ఖమ్మంలో టిఎస్ పి ఆర్ టి యు కామేపల్లి మండల 2025 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఉపాధ్యాయునిగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించు కోవటానికి,ఉపాధ్యాయ ఉద్యమంలో నాయకునిగా ఎదగడానికి డైరీలోని సమాచారం .ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు పి.రాములు,ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న,గౌరవ అధ్యక్షులు జై బా,మండల ఉపాధ్యక్షులు ఎం.మురళీధర్, మండల అసోసియేట్ అధ్యక్షులుశశికళధర్,రాష్ట్ర కార్యదర్శి బాలాజీ,జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీఎన్.వెంకన్న,సంఘ ప్రతినిధులు సత్యనారాయణ,రామయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు మాలికతదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్ వేడుకల్లో విషాదం.

-. క్రాకర్స్ తలకు తగిలి వ్యక్తి మృతి

టి మీడియా, జనవరి1,విశాఖపట్నం : విశాఖపట్నం కూర్మన్నపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 రాత్రి జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. నూతన సంవత్సరానికి క్రాకర్స్ పేల్చి స్వాగతం పలుకుందామనుకున్న ఓ వ్యక్తికి.. ఆ క్రాకర్స్ తలకు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే.. నిన్న రాత్రి ఎక్కడ చూసినా న్యూ ఇయర్ జోషే.. అంతా హ్యాపీ న్యూ ఇయర్ చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరానికి అందరూ ఎంతో సంతోషంగా ఆహ్వానం పలికితే.. ఓ కుటుంబం మాత్రం తీరని విషాదంతో శోకసంద్రంలో మునిగిపోయింది. విశాఖపట్నం కూర్మన్నపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్లపూడి ప్రాంతం.. రజక వీధిలో స్థానికులంతా వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి న్యూఇయర్ సెలబ్రేషన్లలో మునిగిపోయారు. 31వ తేదీ నైట్ కావడంతో అంతా ఆనందంగా గడిపారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు అంతా సిద్ధమవుతూ ఎవరికి తోచిన విధంగా వాళ్ళు సంబరాలు చేసుకున్నారు. ఈలోగా అర్ధరాత్రి 12 గంటలయింది. ఒక్కసారిగా అందరిలో కేరింతలు.. ఒకరినొకరు న్యూ ఇయర్ విషెస్ చెబుతూ సరదాగా గడిపారు.. కేక్ కట్ చేస్తూ వేడుకలు చేసుకున్నారు. పిల్లలు పెద్దలు మహిళలు అంతా సెలబ్రేషన్లలో మునిగిపోయారు. కేక్ కట్ చేసిన తర్వాత.. క్రాకర్స్ కాల్చేందుకు సిద్ధమయ్యారు. ఈలోగా సుధమల శివ అనే వ్యక్తి క్రాకర్స్ షాట్స్ కాల్చారు. ఏమైందో ఏమో కానీ.. క్రాకర్స్ తో శివ నుదుటికి తీవ్ర గాయం అయింది. వెంటనే కుప్పకూలిపోయాడు. హుటా హుటిన శివను సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు. అప్పటికే శివ ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధృవీకరించారు. దీంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలోకి వెళ్లిపోయింది.. ఆ కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

మణిపూర్‌లో దాడులు

టి మీడియా, జనవరి1,ఇంఫాల్ : గత 18నెలల నుండి అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో తాజాగా అనుమానిత దళాలు దాడులు చేశారు. కొత్త సంవత్సం బుధవారం తెల్లవారుజామున మణిపూర్‌లోని ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని కదంగ్‌బండ్ ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు.కాంగ్‌పోక్పి జిల్లాలోని వారి కొండ ప్రాంతాల నుండి మిలిటెంట్లు అధునాతన ఆయుధాలతో అనేక రౌండ్ల కాల్పులు జరిపారు. తెల్లవారుజామున 1 గంటలకు ఇంఫాల్ పశ్చిమ జి

బరిలోకి కోడి పుంజులు.

-రెండు వారాల ముందే కాయ్ రాజా కాయ్

టీ మీడియా, జనవరి1, కాకినాడ :ఏపీలో సంక్రాంతికి ముందే కోళ్లు కత్తులు దూస్తున్నాయి. పొంగల్‌కి రెండు వారాల ముందే పందెం రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటున్నారు. బరులు గీసి బస్తీ మే సవాల్ అంటున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోనూ కోడి పందాలు షురూ అయ్యాయ్. నూతన సంవత్సరం సందర్భంగా పెద్దయెత్తున చేరుకున్న అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ. 13 రోజులు ముందే పిఠాపురంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఆయన.. కోడి పందాలకు పచ్చజెండా ఊపారు. కత్తులు కట్టని కోడిపుంజులను దువ్వి మరీ బరిలోకి దింపారు వర్మ. పందెంలో అలసిపోయిన కోడిపుంజుకు నోటితో నీళ్లు కొట్టి పందానికి పంపారు. అభిమానుల కేరింతల మధ్య కొద్దిసేపు కోడి పందాలును వీక్షించారు. ఈ సందర్భంగా.. సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు వర్మ.పిఠాపురంలో సాంప్రదాయ కోడి పందాలు, ఎడ్ల పందాలు జరుగుతాయని ప్రకటించారు. అయితే.. కోడిపుంజులకు కత్తులు కట్టకుండా, హింసించకుండా జరిగే సాంప్రదాయాలను మాత్రమే ప్రోత్సహిస్తామని చెప్పారు. గ్యాంబ్లింగ్ లాంటి జూదాలను ఆడకూడదని పిలుపునిచ్చారు. గ్యాంబ్లింగ్ ఆడడం చట్ట వ్యతిరేకమని స్పష్టం చేశారు మాజీ ఎమ్మెల్యే వర్మ. ఆ వీడియో దిగువన చూడండి%

దంపతులను ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి

టీ మీడియా, జనవరి1, జగిత్యాల : బైక్ ను కారు ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న బ,ా్యా బ,్ంత్ లిద్దరికీ తీవ్రగాయాలయ్యాయి.భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55) గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆర్కె న్యూ టెక్ గనిలో

-పదవి విరమణ కార్యక్రమం

టీ మీడియా, జనవరి 1, మంచిర్యాల:
మంచిర్యాల జిల్లా లో ఉన్నటువంటి సింగరేణి కాలరీస్ కంపెనీ లో వారు ఇన్ని రోజులు పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు ఐ ఎన్ టీ యు సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కేంద్రకమిటీ సభ్యులు ఐరెడ్డి తిరుపతి రెడ్డి , కిషన్, హన్మంతు,కమలాకర్,జనరల్ షిఫ్ట్ హెడ్ ఓవర్మాన్ కరుణాకర్,ఫిట్ సెక్రటరీ మహేందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ తిరుపతి,మరియు నాయకులు గట్టు రాజు,బి.తిరుపతి, సాగర్, సాయి కృష్ణ, రాజు, వాలి, సుభాన్ పాషా, ఇంద్రసేనా రెడ్డి, తిరుపతి , వంశి రాజిరెడ్డి, పి సత్తయ్య, శ్రీనివాస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అలాగే వారికి వారి పిల్లలకు కుటుంబంలోని వారి అందరికీ ఇన్ని రోజులు పనిచేసి కుటుంబాన్ని పోషించిన మీ నాన్న గారిని ఇక నుండి మీరు అందరూ చంటి పిల్లాడిలా చూసు కోవాలి అని ఎటువంటి ఇబ్బందులు గురిచేయకుండ తల్లి తండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఫిట్ సెక్రటరీ మహేందర్ పదవి విరమణ పొందిన కార్మికుల కుటుంబాలకు చెప్పారు.

రోడ్డుపై పారుతున్న మురికి నీరు

టీ మీడియా, జనవరి 1, ఉప్పమంతల :ఉప్పునుంతల మండలం సిబి తాండ గ్రామంలో సిసి రోడ్డు పక్కనున్న డ్రైనేజీ కాలువలో మట్టి పేరుకు పోయి అధ్వానంగా మారి రోడ్డుపై పారుతూ గ్రామ పరిశుభ్రత అంధకారంలోకి వెళ్లి పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత మండల అధికారులా పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో లేనందున ఈ దుర్భరమైన సమస్యలు కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి స్పందించి కాలువలోని పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శినీ చరవాణిలో వివరణ కోరగా.. సిబి తాండ గా ఉన్న కార్యదర్శి కుటుంబ అనారోగ్య సమస్యతో సెలవుల్లో ఉన్నారు. నేను సిబి తాండ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని నాలుగు రోజులు అయింది. గురువారం ఉదయం గ్రామంలోకి వెళ్లి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించేలా చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపారు.

ఓయూ క్యాలెండర్ విడుదల చేసిన వీసీ..

టి మీడియా, జనవరి1,హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయ నూతన సంవత్సర క్యాలండర్, డైరీ, ఇన్ఫర్మాటికా ను వీసీ ప్రొ. కుమార్ మొలుగరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సరికొత్త ఉత్సాహం, ఉత్తేజంతో రానున్న రోజుల్లో ఉస్మానియా కుటుంబ సభ్యులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రొ. కుమార్ ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరి కుటుంబంలో నూతన ఏడాది వెలుగులు తీసుకురావాలని అన్నారు. 2025లో ఓయూకు ఉత్తమ గుర్తింపు దిశగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ లో మెరుగైన ర్యాంకును సాధించేందుకు పనిచేద్దామని పిలుపునిచ్చారు. గత పది పన్నెండేళ్లలో ఓయూ క్యాలెండర్, డైరీలను ఈ దఫా జనవరి ఒకటో తేదీనే ఆవిష్కరించటం పట్ల ప్రొ. కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకోసం రెండు నెలల ముందు నుంచే డైరీ, క్యాలండర్ కోసం అవసరమైన సమాచారాన్ని సేకరించి కూర్పు చేసిన సిబ్బందిని అభినందించారు. ఓయూ క్యాలెండర్, డైరీ, ఇన్ఫర్మాటికా ఓయూ ప్రెస్ లో రేపటి నుంచి అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. మూడో తేదీ నాటికి ఆయా విభాగాలకు అందుబాటులోకి వస్తాయి. ఉన్నతాధికారులు, అధ్యాపకులు, ప్రైవేటు కళాశాలల వివరాలు సహా ఓయూ సమగ్ర సమాచారంతో కూర్పు చేసిన డైరీ, ఇన్ఫర్మాటికాతో పాటు క్యాలండెర్లను ఓయూ అనుబంధ, స్వయం ప్రతిపత్తి, గుర్తింపు పొందిన సంస్థలు వినియోగించుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన సమాచారం కోసం ఓయూ ప్రెస్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేంద్రనాయక్, విశ్రాంత ఆచార్యులు ప్రొ.కె. స్టీవెన్ సన్, ప్రెస్ డైరెక్టర్ ప్రొ. వి. రమేష్ కుమార్, యూజీసీ డీన్ ప్రొ. లావణ్య, ప్రొ. శ్రీనగేష్, ప్రొ. రాజేంద్ర నాయక్, ప్రొ. శశికాంత్, ప్రొ. శ్రీనివాసులు, ప్రొ. ప్యాట్రిక్, జాయింట్ రిజిస్ట్రార్ ఎం. శ్రీనివాస్ అధ్యాపకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.గత సంవత్సరం విక్రయించిన ధరలకే వీటిని విక్రయించనున్నట్లు డెరైక్టర్ ప్రో.రమేష్ కుమార్ పేర్కొన్నారు. వీసీ ప్రత్యేక చొరవతో ఇలా సకాలం లో విడుదల చేసిననట్లు చెప్పారు.

దుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు..

టి మీడియా, జనవరి1,విజయవాడ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఇవాళ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరితో కలిసి విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మ వారిని దర్శించుకున్న సీఎంకు వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ జస్టిస్ ఎస్ నజీర్‌ను కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడి నుంచి నేరుగా మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయానికి వెళ్లి కార్యకర్తలు, ప్రజలను సీఎం కలిశారు.

రికార్డు బ్రేక్ చేసిన తెలంగాణ మందుబాబులు

-రూ. రూ.3,805 కోట్ల మేర

టి మీడియా, జనవరి1,హైదరాబాద్: లిక్కర్ లెక్కలు. ఎక్సైజ్‌శాఖ చరిత్రలోనే ఎన్నడూ చూడని రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు జరిగాయి. రాష్ట్ర ఖాజానాకు లచ్చిందేవిని తెచ్చిపెట్టింది. గతంతో పోల్చితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా పెరిగినట్లు మద్యం షాపుల యాజమన్యాలు చెబుతున్నాయి. తెలంగాణలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు పెరిగాయి, మొత్తం రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మినట్లు ఎక్సైజ్‌శాఖ లెక్కల్లో తేలింది. డిసెంబరు 23 నుండి 31 వరకు ముఖ్యంగా అధిక అమ్మకాలు జరిగాయి. ఈ రోజుల్లో బిజినెస్ ఇది రూ. 1,700 కోట్ల మేర జరిగింది. 2023లో ఇదే కాలంతో పోలిస్తే ఈ సారి రూ. 200 కోట్ల మేర సేల్స్ పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

రోజువారీ విక్రయాల లెక్కలు ఇలా

డిసెంబర్ 23: రూ. 193 కోట్లు,డిసెంబర్ 24: రూ.197 కోట్లు,డిసెంబర్ 26: రూ. 192 కోట్లు,డిసెంబర్ 27: రూ. 187 కోట్లు,డిసెంబర్ 28: రూ.191 కోట్లు,డిసెంబర్ 30: రూ. 402 కోట్లు,డిసెంబర్ 31: రూ. 282 కోట్లు. పండుగల సీజన్, నూతన సంవత్సర వేడుకల కారణంగా విక్రయాలు ఈ స్థాయిలో పెరిగాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది. శభాష్%%పోలీస్ %..

%తెలంగాణ పోలీసులు ఫిక్స్ అయ్యారు.. ఫిక్స్ చేశారు.. ఇంకేముందీ ఫర్ఫెక్ట్ ప్లానింగ్ తో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను విజయవంతం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో అయితే నో క్రైం.. జీరో యాక్సిడెంట్స్.. అవును.. హైదరాబాద్ సిటీలోని కోటికి పైగా ఉన్న జనం.. ఒకే రోజు.. ఒకేసారి వేడుకలు చేసుకుంటారు.. వేలాది ఈవెంట్స్ జరిగాయి. హోటల్స్, బార్లు, పబ్స్, ఫంక్షన్ హాల్స్ ఎక్కడ చూసినా సెలబ్రేషన్స్ అంబరాన్నంటాయి. అయినా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగలేదు. పక్కా ప్లానింగ్‌తో పనిచేసిన పోలీస్ యంత్రాంగం విజయం సాధించింది. వారం రోజుల ముందు నుంచే వార్నింగులిస్తుండటం%% డిసెంబర్ 31న స్ట్రిక్ట్‌గా రూల్స్ అమలు చేయడంతో ఆల్ హ్యాపీస్ అన్నట్లుగా ఉంది పరిస్థితి.

యూనియన్ బ్యాంకులు పరిశీలించిన జిల్లా ఎస్పీ

టీ మీడియా, డిసెంబర్1 , ఆత్మకూర్ :వనపర్తి జిల్లా అమరచింత మండలం కేంద్రంలోని డిసెంబర్ 30 తారీఖున జరిగిన చోరీ యత్నంలో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బ్యాంకు పరిసరాలను పరిశీలించారు. కుర్చీ తెలియని వ్యక్తులు చేసిన చోరీ విఫలం కావడంతో దొంగలు ఎలా వచ్చారు, ఏమే చేశారని, బ్యాంకులో ఏమైనా పోయాయా అనే విషయాలు బ్యాంకు అధికారులను అడిగి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు ఆత్మకూర్ సిఐ, మరిచింత ఎస్సై, అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

టీ మీడియా, జనవరి1, ఎండపల్లి :ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అభాగ్యులకు అండ మీ అడ్డూరి కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామామంలోని కొంతమంది నిరుపేదలు దుప్పట్లు లేక చలికి ఇబ్బంది పడుతున్నారని గుర్తించి, వృద్ధులు అయిన ,లక్ష్మి,లలిత,శాంతమ్మ,శంకరమ్మ,రజిత లకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లొ రాష్ట్ర అధ్యక్షుడు అమరగొండ సత్యనారాయణ గౌడ్,గాజుల విజయ్ కుమార్,బొంగని హరీష్,పరకాల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి మహిళా ప్రతిభ పురస్కారం కు ఎంపిక

టీ మీడియా,జనవరి 1,గోదావరిఖని :ఎన్టీపీసీ పట్టణానికి చెందిన గోలివాడ చంద్రకళ గత 25 సంవత్సరాలుగా మహిళా సాధికారత,మహిళా ఆర్థికాభివృద్ధి,మహిళా అభ్యుదయం గురించి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ,శ్రీమతి సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి మహిళా ప్రతిభ పురస్కారం అవార్డుకు ఎంపిక చేయడం జరిగినదని అవార్డుల కమిటీ చైర్ పర్సన్ బీ.మణి మంజరి తెలియజేయడం జరిగింది.ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో శుక్రవారం, జనవరి 3 వ తేదీన రవీంద్రభారతి లో అందజేస్తారని తెలియజేశారు.కాగా సావిత్రి బాయి పూలే మహిళ రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారానికి ఎంపిక అయిన గోలివాడ చంద్రకళ కు స్థానిక మహిళలు కంది సుజాత, మేడగోని స్వప్న,మందల రమాదేవి,గాదం సరిత లక్ష్మి,బిల్లా శ్రీదేవి, సానికొమ్ము రమ,గోలివాడ సరిత,జనగామ రాజేశ్వరి, పిట్టల చంద్రకళ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో : పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన ఎడవల్లి బంగరమ్మ 72 వృద్ధురాలు మంగళవారం మృతి చెందడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ సూచన మేరకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతురాలి కుటుంబానికి ఐదువేలు ఆర్థిక సాయం పంపారు. ఇట్టి నగదును పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతే రాముడు, శివ సాయి చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వీరి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు మోతె లక్ష్మీకాంత్, వై. కృష్ణ కుమార్, వై బండలయ్య, తదితరులు మృతురాలికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చరిత్రలో మైలురాళ్ళుగా అమరావతి

-ప్రతిష్టాత్మకంగా ముందడుగు

-20,89,260 స్క్వేర్ ఫీట్ ప్రాంతం

టీ మీడియా, జనవరి1, అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణకు ప్రతిష్టాత్మకంగా ముందడుగు వేస్తోంది. నూతన సంవత్సర రిజల్యూషన్‌గా భావిస్తూ ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకునిధుల సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈ-టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. సీఆర్‌డీఏ (కాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. ఇప్పటికే హ్యాపీ నెస్ట్ నిర్మాణం కోసం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సీఆర్డీఏ రూ. 818 కోట్ల అంచనా వ్యయంతో గత డిసెంబర్ నెలలో టెండర్లు పిలిచింది. సీఆర్డీఏ చేపట్టనున్న ఈ గృహనిర్మాణ ప్రాజెక్టులో జీం18 విధానంలో 12 టవర్లు నిర్మిస్తారు. మొత్తం 1,200 ఫ్లాట్లు ఉంటాయి. మొత్తం నిర్మాణ ప్రాంతం 20,89,260 స్క్వేర్ ఫీట్. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణాన్ని నేలపాడు 2018లో ప్రారంభించాలని ప్రకటించగా, చాలా మంది ఆ ఫ్లాట్ల కోసం బుకింగ్ కూడా చేసుకున్నారు. ఇంకా పలు ఫ్లాట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నట్టు తాజాగా ప్రకటించింది .

టెండర్లలో ప్రధాన ప్రాజెక్టుల వివరాలులి

1. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు

మొత్తం రూ.1,206 కోట్లు వ్యయంతో ప్రధాన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు. జోన్ 5బీ పరిధిలో రూ. 603 కోట్లతో రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, సీవరేజీ వ్యవస్థ, డక్ట్స్, ప్లాంటేషన్ పనులు చేపడతారు. ఈ పనులు తుళ్లూరు, అబ్బరాజుపాలెం, బోరుపాలెం, దొండపాడు, రాయపూడి గ్రామాలను కవర్ చేస్తాయి.

2. వరదనీటి నిర్వహణ ప్రాజెక్టులు

వరదనీటి నిర్వహణ కోసం రూ. 1,585.96 కోట్లు కేటాయించగా వీటికి రెండు మూడు రోజుల్లో టెండర్లను పిలవాలని భావిస్తున్నారు. మూడు ప్రత్యేక ప్యాకేజీల కింద ఈ పనులను చేపట్టనున్నారు.

ఈ-టెండర్ల ప్రక్రియ

ఈ మేరకు ట్రంక్ ఇంఫ్రాస్ట్రక్చర్ పనులకు ఈ-టెండర్లను ఇప్పటికే సీఆర్‌డీఏ తాజాగా ఆహ్వానించింది. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు టెండర్ల సమర్పణకు గడువుగా విధించింది. అలాగే జనవరి చివరి వరకు మరిన్ని టెండర్లు పిలిచే అవకాశం ఉంది. 2027 డిసెంబర్ నాటికి ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ప్రస్తుతం రూ.30,000 కోట్లకు పైగా విలువైన పనుల కోసం టెండర్లు పిలిచే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈ నెలలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని మంత్రి నారాయణ పలుమార్లు ప్రకటించారు. ఇప్పటికే సీఆర్‌డీఏ అథారిటీ, కేబినెట్ ఆమోదం పొందిన పలు ప్రాజెక్టులు ఈ నెలలో టెండర్ల కు సిద్ధం అవుతున్నాయి.

ప్రత్యేక ప్రణాళికలు

రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, విద్యుత్, ప్లాంటేషన్ వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెడుతోంది ప్రభుత్వం. ముందుగా వాటిపైనే దృష్టి సారించింది. కార్యాచరణకు సిద్ధమైంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోంది.

ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి

ప్రభుత్వం అమరావతిని కేవలం రాష్ట్ర రాజధానిగా కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే అమరావతి మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి, జీవన ప్రమాణాల పరంగా కీలక కేంద్రంగా మారనుంది. మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను వేగవంతం చేసి, భవిష్యత్‌లో రాజధాని ప్రజలకు మెరుగైన జీవన శైలిని అందించడంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వం సి ఆర్ డి ఎ ను ఆదేశించింది. ఒక రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో ఈ నిర్మాణాలు మైలురాళ్ళుగా నిలవనున్నాయి.

అశ్రునయనాలతో.. కరివేద అప్పారావు అంతిమయాత్ర.

టి మీడియా,జనవరి1,మధిర:సుశీల విద్య సంస్థల అధినేత, కరివేద వెంకటేశ్వరరావు, రాము తండ్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ గారి మామగారు కరివేద అప్పారావు (88) అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి వారి బంధువులు, పట్టణ ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు పట్టణ ప్రముఖులు కమ్మ సేవా సమితి సభ్యులు తదితరులు హాజరై కరివేద అప్పారావు గారికి ఘనంగా నివాళులర్పించి వారి యాత్రలో పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా రక్తదానం

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :
నూతన సంవత్సరం సందర్భంగా జనరల్ ఆస్పత్రిలో ఓటి ఇంచార్జ్ కౌసర్ సుల్తానా ఆధ్వర్యంలో ఓటి స్టాఫ్ ఐదు మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింగ్ సూపర్డెంట్ గౌరీ దేవి, నర్సింగ్ సిస్టర్ భాగ్యలక్ష్మి విచ్చేశారు. ఓటి సిబ్బందికి కృతజ్ఞతలు అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం చేసిన వారు నర్సింగ్ ఆఫీసర్స్ వెంకటేష్, సద్దాం,ఓటి అసిస్టెంట్ భరత్ కుమార్, దివాకర్, స్వీపర్ భాగ్యమ్మ , ఓటీ సిబ్బంది మహేష్, ఎండి జాకీర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని ఓదార్చిన

ఎ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :
వనపర్తి పట్టణం 18 వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొర్ల బాలయ్య మాతృ మూర్తి చనిపోయి నందున ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అక్కడికి చేరుకొని పూలమాలలు వేసి నివాళులు లర్పించారు.ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు దహన సంస్కారాలకు తన వంతుగా కొంత డబ్బును సహాయం చేశారు. తల్లిని కోల్పోయిన గొర్ల బాలయ్య కుటుంబాన్ని ఓదారుస్తూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పాటు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పలుస రమేష్ గౌడ్, గ్రంథాలయం సంస్థ మాజీ డైరెక్టర్ గంధం బాల పేరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ డి దానెలు, టిఆర్ఎస్ పార్టీ యువత ఉపాధ్యక్షులు గొర్ల ప్రేమ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్యవంశం మని కుమార్ పసుపుల చంద్రయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆకలి బువ్వ సేవా సమితి లో

-నూతన సంవత్సర వేడుకలు

టీ మీడియా ,జనవరి 1 ,చిన్న చింతకుంట
:చిన్న చింత కుంట మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామం లో ఆకలి బువ్వ సేవాసమితి వ్యవస్థాపకులు వడ్డేమాన్ రాజేంద్ర ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు చిన్నారులతో కల్సి కేక్ ను కోసి గ్రామస్థులకు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెల్పిండు సేవా సమితి వ్యవస్థాపకులు వడ్డేమాన్ రాజేంద్ర అనంతరం గ్రామస్థులు కూడా రాజేంద్ర కు కేక్ ను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కొంతమంది మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు బోరింగ్ శ్రీనివాసులు,సంటోలదావీదు,ఉండేకోడ్ శ్రీను,కడియాల దేవేందర్,ఆత్మకూరు దేవదానం,జెల్ల సాయిలు, ఉండేకోడ్ వెంకటేష్,సిర్రా ప్రసాద్,సిద్దమ్మ,ఏం.బుచ్చమ్మ,జయశ్రీ,రిబిక, రేణుక,నర్వ చెంద్రమ్మ, రూప, లతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్

- అందుబాటులోకి టీటీడీ 2025 క్యాలెండర్లు, డైరీలు

టీ మీడియా ,జనవరి 1 ,తిరుమల : శ్రీవారి భక్తులకు శుభవార్త. 2025 సంవత్సరానికి సంబంధించి క్యాలెండర్లు, డైరీలను తిరుమల తిరుపతి దేవస్థానం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇప్పటి వరకు ఆఫ్‌లైన్‌లో, పోస్టల్ విధానం ద్వారా కొనుగోలు చేసే అవకాశం ఉండగా.. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి టీటీడీ క్యాలెండర్లు, డైరీలను పొందవచ్చు. 2025 ఏడాదికి సంబంధించి 12 పేజీలు, 6 పేజీలు, సింగిల్ షీట్, టేబుల్ టాప్ క్యాలెండర్లు అందుబాటులో ఉన్నాయి. మరి వాటిని ఎలా బుక్? చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..క్యాలెండర్? వివరాలు ఇవే: శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవార్ల పెద్ద సైజు, శ్రీ పద్మావతి సమేతంగా శ్రీవారి ఫొటోతో క్యాల